
సాక్షి పల్నాడు

ఆదివారం । 10 । నవంబర్ । 2024



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 8788 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 12000 క్యూసెక్కులు వదులుతున్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 587.40 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి కుడికాలువకు 10,120 క్యూసెక్కులు వదిలారు.

సహస్ర లింగార్చనలు



ఫిరంగిపురం: తక్కెళ్లపాడు గ్రామంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో కార్తికమాసాన్ని పురస్కరించుకొని శనివారం సహస్ర లింగార్చన పూజలు వైదిక సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

న్యూస్‌రీల్


ఉచిత న్యాయసేవలను పొందవచ్చు

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె నరేంద్రరెడ్డి



చిలకలూరిపేట: ఆర్థిక స్థోమత లేని వారు మండల న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయసహాయం పొందవచ్చని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె నరేంద్రరెడ్డి చెప్పారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పసుమర్రు గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ న్యాయ సహాయం కోసం స్వయంగా మండల న్యాయసేవాధికార సంస్థను సంప్రదించటంతో పాటు, ఉత్తరం రాయడం, లేదా నల్సా హెల్ప్ లైన్ నంబర్ 15100లో సంప్రదించవచ్చన్నారు. దీంతో పాటుగా కక్షిదారులు లోక్‌అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని వెల్లడించారు. వివిధ చట్టాలపై సీనియర్ న్యాయవాదులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి వెంకటేశ్వరరావు, జీవీహెచ్ ఎస్ ప్రసాద్, ఎం భానుప్రసాద్, రూరల్ ఎస్‌ఐ జి అనిల్‌కుమార్, స్కూల్ హెచ్‌ఎం వై హనుమంతరావు పాల్గొన్నారు.

అమరేశ్వరునికి లక్ష బిల్వార్చన




అమరావతి: పంచారామ క్షేత్రాలలో ప్రథమారామక్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయంలో శనివారం లోక కల్యాణార్థం ప్రజలంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో జీవించాలనే సంకల్పంతో దాతల సహకారంతో అమరేశ్వరునికి లక్షబిల్వార్చనను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ అర్చకులు, వేదపండితులు జరిపించారు. తొలుత మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహించి గణపతి హోమం నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణ అనంత రం సహస్ర నామాలతో రుత్విక్కులు అమరేశ్వరునికి లక్ష బిల్వదళార్చన నిర్వహించారు. బాలచాముండికా అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి శ్రీపుష్పయాగం



నగరంపాలెం: స్థానిక ఆర్ అగ్రహారం శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శనివారం శ్రీ పుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్తిక మాసం, శ్రవణా నక్షత్రం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, అలంకార పూజ అర్చన కార్యక్రమాలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత రమణీయంగా చేపట్టారు. 21 రకాల పుష్పాలతో పుష్పయాగ మహోత్సవం భక్తి ప్రపత్తులతో నిర్వహించగా, భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ పర్యవేక్షించారు.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 5706 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 292 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 1089 క్యూసెక్కులు, తూర్పు కెనాల్‌కు 540 క్యూసెక్కులు, పశ్చిమ కెనాల్‌కు 178 క్యూసెక్కులు, నిజాంపట్నం కాలువకు 398 క్యూసెక్కులు, కొమ్మమూరు కాలువకు 3040 క్యూసెక్కులు విడుదల చేశారు.

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): వరుస సెలవుల నేపథ్యంలో శనివారం ఇంద్రకీలాద్రికి భక్తుల రద్దీ పెరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, ఒడిశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనానికి గంటన్నర సమయం పట్టింది.

అవమానాలు.. వేధింపులు!

- ఇప్పటికే ఒకరికి 150 - 200 కుటుంబాల బాధ్యతలు
- వందరోజుల పాలన స్టిక్కర్లు అంటించేదీ వీళ్లే..
- మరుగుదొడ్ల ఫొటోల అప్‌లోడ్ బాధ్యత వీళ్లదే..
- కొత్తగా జియో ట్యాగింగ్ బాధ్యతలు సైతం..
- వలంటీర్లు చేసిన పనులన్నీ సచివాలయ ఉద్యోగులకే
- పెరుగుతున్న పనిభారం.. భవిష్యత్‌పై అనుమానం
- స్థాయి దిగజార్చేలా పద్ధతి ప్రకారం కుట్ర జరుగుతోందంటున్న పరిశీలకులు

గతమెంతో ఘనం.. వర్తమానం అధ్వానం. నాడు రాచఠీవి.. నేడు భవిత ఎండమావి. ఇదీ సచివాలయ ఉద్యోగుల దీనస్థితి. వలంటీర్లను పక్కనబెట్టి, వారి పనులన్నింటినీ వీరి నెత్తిన పెట్టడమే కాకుండా రోజుకో కొత్త బాధ్యతను అప్పగిస్తూ మోయలేని భారాన్ని ప్రభుత్వం మోపుతోంది. ఉన్నత చదువులు చదివి, తమను తాము నిరూపించుకుందామని ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వీరికి ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించే పనులు, మిగతావారు వద్దన్న పనులు సైతం అప్పగిస్తూ అవమానభారానికి గురిచేస్తోంది. తాజాగా జియో ట్యాగింగ్ పనులు సైతం అప్పగిస్తూ మరింత ఒత్తిడిలోకి నెట్టింది.

సాక్షి ప్రతినిధి, గుంటూరు: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ ఉద్యోగులను ఒక పద్ధతి ప్రకారం పెద్ద వలంటీర్లుగా మార్చేస్తోందనే విమర్శ సర్వత్రా వినిపిస్తోంది. వలంటీర్ల సేవలను నిలిపివేసిన ప్రభుత్వం వారు చేసిన పనులన్నింటినీ సచివాలయ ఉద్యోగులపై రుద్దుతోంది. రోజుకో కార్యక్రమాన్ని వీళ్ల నెత్తిన పెట్టడంపై సచివాలయ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ చేసే బాధ్యతను సైతం అప్పగిస్తూ పని ఒత్తిడిని మరింత తీవ్రం చేయనుంది.

స్టిక్కర్లు అంటించే పనులు సైతం..

పెద్ద వలంటీర్లుగా సచివాలయ ఉద్యోగులు



కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వలంటీర్లను ఆపివేసి పింఛన్ల పంపిణీ బాధ్యతను సచివాలయ సిబ్బందికి అప్పగించిన సంగతి తెలిసిందే. గతంలో వలంటీరుకు 50 నుంచి 60 కుటుంబాలు మాత్రమే ఉండగా, మూడు క్లస్టర్లు కలిపి అంటే సుమారు 150 నుంచి 200 కుటుంబాల బాధ్యతను సచివాలయ సిబ్బందికి అప్పగించారు. తర్వాత కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన పూర్తి అయిన తర్వాత మాది మంచి ప్రభుత్వం అంటూ ఇంటింటికి తిరిగి స్టికర్లు అంటించే బాధ్యతను కూడా అప్పగించారు. తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ ఫొటోలు తీసి అప్‌లోడ్ చేసే బాధ్యతను కూడా సచివాలయ సిబ్బందికే అప్పగించారు. ఈ బాధ్యత గతంలో ప్రభుత్వోపాధ్యాయులు నిర్వహించేవారు. వారు దీన్ని వ్యతిరేకించడంతో కొత్త ప్రభుత్వం రాగానే ఆ బాధ్యతను సచివాలయ సిబ్బందికి బదిలీ చేసింది. బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ అయ్యిందా లేదా చూసే బాధ్యత కూడా వీరికే అప్పగించారు.



సచివాలయ ఉద్యోగులకు ఇచ్చిన జియో ట్యాగింగ్ యాప్

తాజాగా జియో ట్యాగింగ్..

తాజాగా ప్రతి ఇంటికి వెళ్లి జియో ట్యాగింగ్ చేసే బాధ్యతను అప్పగిస్తూ ఆదేశాలు వచ్చాయి. గతంలో ప్రతి ఇంటిని ట్యాగింగ్ చేసి వారికి పథకాలు అందుతున్నాయా లేదా అన్న బాధ్యతను వలంటీర్లు నిర్వహించేవారు. ఇప్పుడు ఈ బాధ్యతను కూడా వీరికే అప్పగించారు. దీనికోసం ఎంప్లాయీ మొబైల్ యాప్ పేరుతో ఒక యాప్‌ను కూడా సిద్ధం చేశారు. పైగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బహిరంగ సభల్లో మాట్లాడుతూ పింఛన్లు ఇంటికి వచ్చి ఇవ్వకపోతే నిలదీయండంటూ ప్రజల్ని సచివాలయ ఉద్యోగులపైకి రెచ్చగొడుతున్నారు. ఎన్నికలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీలు నిర్వహిస్తూ వచ్చిన బీఎల్‌ఓ (బూత్ లెవల్ ఆఫీసర్) బాధ్యతలను కూడా సచివాలయ ఉద్యోగులకే అప్పగించారు. ఇప్పుడు సుమారు ఆరేడు జిల్లాల పరిధిలో ఎంఎల్‌సీ ఎన్నికలు జరుగుతున్నాయి. పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియలో వాటిని తనిఖీ చేసే బాధ్యత కూడా వీరికే అప్పగించారు. ఈ బాధ్యతలు నిర్వహించినందుకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకూ చెల్లించ లేదు.

సచివాలయ వ్యవస్థపై స్పష్టత ఇవ్వాలి



రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థ కొనసాగిస్తారా? లేదా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. సచివాలయ ఉద్యోగులను ఆయా మాతృశాఖల్లో పదోన్నతులు ఇస్తారా లేక వివిధ శాఖల్లో విలీనం చేస్తారా అనే విషయం తేల్చి చెప్పాలి. ప్రజలకు ప్రభుత్వం తరఫున వివిధ సేవలు అందించడానికి సచివాలయ ఉద్యోగులు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. గత నాలుగు నెలల నుంచి సచివాలయ ఉద్యోగులకు అప్పగిస్తున్న వివిధ విధుల (పాఠశాలల్లో మరుగుదొడ్ల ఫొటోలు తీయడం, ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించడం, ప్రతి ఇంటి జియో కో–ఆర్డినేట్స్ ట్యాగింగ్ చేసుకోవడం) వల్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు.

– షేక్ అబ్దుల్ రజాక్, ఆంధ్రప్రదేశ్ గ్రామ/వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

పదోన్నతులు ఏవీ?

సచివాలయ వ్యవస్థ వచ్చి ఐదేళ్లు దాటిన తర్వాత కూడా తమ భవిష్యత్ ఏంటనే ప్రశ్నలు వారిలో ఉత్పన్నం అవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 20 వేల మంది ఉద్యోగులు ఉండగా వ్యవసాయ శాఖలో ఉన్న కేవలం 250 మందికి మాత్రమే పదోన్నతులు వచ్చాయి. మిగిలిన వారికి ఏ మాత్రం అవకాశం లేకుండా పోయింది. అందరూ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, బీటెక్‌లు చదివి ఈ ఉద్యోగంలోకి వచ్చిన వారే. వారందరినీ వలంటీర్ల స్థాయికి దిగజార్చే ప్రక్రియను ప్రభుత్వం ఒక క్రమ పద్ధతిలో అమలు చేస్తూ వస్తోంది. వారి మధ్య ఐక్యత లేకపోవడం వల్ల ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నించలేని పరిస్థితి ఉంది. సచివాలయ ఉద్యోగులకు సంబంధించి ఏం నిర్ణయం తీసుకోవాలన్న విషయంపై ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకూ స్పష్టమైన నిర్ణయం వెలువడలేదు.

రక్తనిధి కేంద్రానికి రూ.5లక్షల ఎంపీ నిధులు

- ప్రకటించిన రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి
- ఇప్పటికే రూ.5 లక్షలు మంజూరు చేసిన ఎంపీ



రక్తనిధి కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ అయోధ్య రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: ప్రభుత్వ వైద్యశాలలో రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూర్తయి త్వరలో ప్రారంభించబోతున్న కాంపోనెంట్ బ్లడ్‌సెంటర్‌కు రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి మరో రూ.5లక్షలు తన ఎంపీ నిధులు మంజూరుచేశారు. ఇప్పటికే ఆయన రూ.5లక్షలు ఇచ్చిన విషయం విధితమే. శనివారం బ్లడ్‌సెంటర్‌ను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి సందర్శించారు. బ్లడ్‌సెంటర్ విశేషాలు, పరికరాల గురించి ఆయనకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బ్లడ్‌సెంటర్‌కు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పీవీఎం శరత్ బాబు, కోశాధికారి జి.మురళీకృష్ణ, మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రేహమతుల్లా, డాక్టర్ సృజన, కేఎంయస్‌వి శ్రీనివాసగుప్తా, బత్తుల మురళి, మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, వైఎస్సార్ సీపీ నాయకులు పాలపర్తి వెంకటేశ్వరరావు, గంటెనపాటి గాబ్రియేలు, మూరే రవీంద్రరెడ్డి, కారుమంచి మీరావలి పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే..



పవని భానుచంద్రమూర్తి



గోనెళ్ల శేషవరలక్ష్మి



కేవీ శ్రీనివాసరావు

చీరాల అర్బన్: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు చీరాల నియోజకవర్గం నుంచి ఇద్దరు, అద్దంకి నియోజకవర్గం నుంచి ఒకరు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల జాబితాను ప్రకటించింది. వీరిలో చీరాల పట్టణంలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పవని భానుచంద్రమూర్తి, చీరాల మండలం ఈపూరుపాలెంలోని జెడ్పీ గాళ్స్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిషు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జి.శేషవరలక్ష్మి ఎంపికయ్యారు. పట్టణంలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పవని భానుచంద్రమూర్తి 2018లో ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం ఆయన బాపట్ల జిల్లా సైన్స్ కాంగ్రెస్ కో–ఆర్డినేటర్‌గా, నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో–ఆర్డినేటర్ పనిచేస్తున్నారు. అలానే ఎనిమిదో తరగతి ఫిజికల్ సైన్స్ పాఠ్యపుస్తక తెలుగు అనువాదకులుగా పనిచేశారు. ఈపూరుపాలెం గాళ్స్ ఎస్‌ఏ ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న జి.శేషవరలక్ష్మి 2019 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అలాగే 8,9,10 పాఠ్యపుస్తక ఇంగ్లిషు అనువాదకులుగా పనిచేశారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులందుకున్న వీరిని పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

చక్రాయపాలెం హెచ్‌ఎంకు అవార్డు..

అద్దంకి రూరల్: మండలంలోని చక్రాయపాలెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కోట వెంకట శ్రీనివాసరావు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. 2004లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా, పలు సంస్థలు ఆయను అవార్డులు ప్రదానం చేశాయి. మండలంలోని ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు.

లోకేష్ రెడ్‌బుక్ మేరకే సోషల్ మీడియాపై వేధింపులు

- పోలీసులు అక్రమ అరెస్టులను నిలిపివేయాలి
- జిల్లా ఎస్పీని కలిసి కోరిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



జిల్లా ఎస్పీని కలిసి మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్రవ్యాప్తంగా మంత్రి లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం మేరకే వైఎస్సార్ సీపీ సోషల్ మీడియాకు చెందిన వారిపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టి చిత్రహింసలకు గురిచేసి అరెస్టుచేసి జైళ్లకు పంపించి వారిని, వారి కుటుంబ సభ్యులను పోలీసులు వేధిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సోషల్‌మీడియా కార్యకర్తలపై ప్రభుత్వ వేధింపులను నిరసిస్తూ జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావును ఆయన కార్యాలయంలో కలిసి అక్రమ అరెస్టులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసులు పల్నాడు జిల్లాకు సంబంధించి సుమారు 20 మందిపై ఈ విధంగా తప్పుడు కేసులు పెట్టారని, చిలకలూరిపేటకు చెందిన సుధారాణి అనే మహిళ, ఆమె భర్తను అదుపులోకి తీసుకొని తీవ్రంగా కొట్టి పలు ప్రాంతాల్లోని పోలీసుస్టేషన్లకు తిప్పి మహిళ అని కూడా చూడకుండా తీవ్రంగా హింసించారన్నారు. తల్లిదండ్రులను పిల్లలు కూడా కలవనీయకుండా చేశారన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేనలకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు పోస్టులు పెడితే తప్పులేనిది ఒక్క వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పెడితే తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. ఇప్పుడు రాష్ట్రంలో లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. దీనిని నడిపించేందుకు పోలీసులు సీరియస్‌గా పనిచేస్తున్నారని, ఆ విధంగా చేయని ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలను ట్రాన్స్‌ఫర్లు, సస్పెండ్ చేసి బెదిరించి వారి చేత ఈ అకృత్యాలకు తెరతీశారన్నారు. తాము ఏం చెబితే అది పోలీసులు వినాలనే చందంగా భయానకంగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీని కలిసి అరెస్టుచేసిన వారి వివరాలను అందజేశామన్నారు. సోషల్ మీడియాలో అన్నీ పార్టీల వారు ఉన్నారన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేనలకు చెందిన వారు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన భార్య భారతమ్మ, తల్లి విజయమ్మ, అనేకమంది వైఎస్సార్ సీపీ నాయకులపై చెడ్డగా పోస్టులు పెడుతున్నారన్నారు. అయితే వీరు పెట్టేది తప్పు కానట్లు, కేవలం వైఎస్సార్‌సీపీ వారు పెట్టేవే తప్పుడివి అయినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. వీరిని మాత్రమే జైళ్లకు పంపిస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉండగా మంత్రి లోకేష్ టీడీపీ సోషల్ మీడియా సైనికులు అంటూ ఒక వ్యవస్థనే నడిపించాడన్నారు. అమెరికాలో కాల్ సెంటర్లు ఏర్పాటుచేసి నడిపించాడన్నారు. గతంలో మూడేళ్లు, రెండేళ్ల క్రితంపెట్టిన పోస్టులన్నింటినీ బయటకు తీసి ఇప్పుడు నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి చిత్రహింసలు చేస్తున్నారన్నారు. ఈ చర్యలపై వైఎస్సార్ సీపీ తరఫున న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు ఏం జరిగినా వెంటనే తెలియచేయాలని, ఇప్పటికే ఫోన్‌నంబర్లు ఇవ్వటం జరిగిందన్నారు. రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టులకు వెళ్లి న్యాయం పోరాటం చేసి కార్యకర్తలకు రక్షణ కల్పిస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ వెంకటప్పారెడ్డి, కందుల ఎజ్రా, పచ్చవ రవీంద్రబాబు, గంటెనపాటి గాబ్రియేలు, పాలపర్తి వెంకటేశ్వరరావు, మూరే రవీంద్రరెడ్డి ఉన్నారు.

అధికారుల చొరవతో తీరిన సాగునీటి సమస్య



రైతుల సమక్షంలో పంటకాలువ నుంచి దిగువ పొలాలకు నీటిని వదులుతున్న అధికారులు

చీరాలటౌన్: కొన్నేళ్లుగా ఎరుకుల బాడవ పొలాలు, ఇతర రైతులకు సాగునీటి వివాదం ఉంది. దీంతో దిగువన ఉన్న పంట పొలాలకు సాగునీరు సక్రమంగా అందడం లేదని ఆ ప్రాంత రైతులు తహసీల్దార్ కుర్రా గోపీకృష్ణకు ఇచ్చిన ఫిర్యాదుపై శనివారం విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించారు. వివరాల్లోకెళితే.. మండలంలోని ఈపురుపాలెం రెవెన్యూ పరిధిలోని చిట్టివాద, ఎరుకుల బాడవ, సాల్వేషన్ ఆర్మీ పొలాలు ఉన్న రైతుల్లో కొందరు దిగువ ప్రాంత రైతులకు సాగునీరు సక్రమంగా అందించకుండా కొన్నేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీంతో ఆ ప్రాంత రైతులు ఇటీవల తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాధిత రైతులు, సమస్యకు కారణమైన సంబంధిత పొలాల రైతులతో రూరల్ సీఐ పి.శేషగిరిరావు, రూరల్ ఎస్‌ఐ అంబటి చంద్రశేఖర్, ఇతర రెవెన్యూ సిబ్బంది సహకారంతో చర్చలు జరిపారు. ఎరుకుల బాడవ పొలాల రైతులు, తమ పొలాలకు దిగువున ఉన్న 249 ఎకరాల పొలాలకు సాగునీరు అందించకుండా ఇబ్బందులకు గురిచేయడం దారుణమని తెలిపారు. రైతులు అందరూ సాగునీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకుని పంటలు సాగు చేసుకోవాలే కానీ ఇబ్బందులు పెట్టకూడదని వివాదాలు లేకుండా రైతులు అందరు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని పోలీసులు, తహసీల్దార్ సమక్షంలో సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. వివిధ వివాదాలు కోర్టుల్లో ఉన్నాయని వాటికి కూడా పరిష్కారం చూపి ఎవరికీ ఇబ్బందులు లేకుండా చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కాలువ నుంచి అధికారులు రైతుల సమక్షంలో దిగువ పొలాలకు నీటిని వదిలారు. దీంతో రైతులు తహసీల్దార్, రూరల్ సీఐ, ఎస్‌ఐలకు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

బాపట్ల శాస్త్రవేత్తకు ఎం.ఎస్.స్వామినాథన్ అవార్డు



బొడ్డుపల్లి మారుతీప్రసన్న

బాపట్ల: మొక్కజొన్నపై విస్తృత పరిశోధన చేసిన బాపట్లకు చెందిన బొడ్డుపల్లి మారుతీప్రసన్నకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక టాస్ ఎం.ఎస్.స్వామినాథన్ అవార్డు దక్కింది. వ్యవసాయ రంగంలో విశిష్ట సేవలు అందించిన శాస్త్రవేత్తలకు ఈఅవార్డును ప్రతి ఏటా ఢిల్లీకి చెందిన ట్రస్ట్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ (టాస్) అందిస్తోంది. ఈ ఏడాది డిసెంబరు 20వతేదీన ఢిల్లీలో కేంద్ర మాజీ మంత్రి సురేష్‌ప్రభు చేతులమీదుగా ఈఅవార్డును పొందనున్నారు. బొడ్డుపల్లి మారుతీప్రసన్న ప్రస్తుతం కెన్యాలోని నైరోబీలో అంతర్జాతీయ మొక్కజొన్న పరిశోధనా కేంద్రం విభాగాధిపతిగా పని చేస్తున్నారు. గతంలో మెక్సికోలో ఇదే పరిశోధనా కేంద్రం సంచాలకులుగా కూడా పని చేశారు. 1965 ఆగష్టు 31న బాపట్లలో జన్మించిన మారుతీప్రసన్న స్థానిక వ్యవసాయ కళాశాల్లో బీఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులు పూర్తి చేసుకున్నారు. ఢిల్లీలోని భారతీయ కృషి అనుసంధాన పరిషత్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసుకున్నారు. 1991లో అదేసంస్థకు చెందిన ఐఏఆర్‌ఐలో జన్యుశాస్త్రవేత్తగా చేరి రెండు దశాబ్దాలపాటు సేవలు అందించారు. మొక్కజొన్నపై విశిష్ట పరిశోధనలు చేపట్టారు. ఉత్తమ పరిశోధనలకు పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవటంతో బాపట్ల పుర ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

అల కార్తిక దీపం!



సముద్రపు అలలపై కార్తిక దీపం వెలిగించినట్లు.. ఉషోదయపు భానుడు కనువిందు చేశాడు. సూర్యలంక తీరంలో శనివారం వేకువజామున కనిపించిన ఈ దృశ్యం కార్తిక స్నానాలకు తీరానికి వచ్చిన పర్యాటకుల మనసు దోచుకుంది.

– సాక్షి ప్రతినిధి, బాపట్ల

ఏఎన్‌యూ అధ్యాపకులకు 'ఉత్తమ' అవార్డులు

ఏఎన్‌యూ: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ఆరుగురు అధ్యాపకులు ఎంపికయ్యారు. వీరిలో ఆచార్య ఎస్.వి.కృష్ణారావు (తెలుగు), ఆచార్య డి.రామచంద్రన్ (కెమిస్ట్రీ), ఆచార్య వై.అశోక్ కుమార్ (అంబేద్కర్ చైర్), ఆచార్య ఎం.త్రిమూర్తి రావు (సోషల్ వర్క్), డాక్టర్ పి.పూర్ణచంద్రరావు (టూరిజం), డాక్టర్ పి.బ్రహ్మాజీరావు (ఎన్విరాన్‌మెంటల్ సైన్స్)లు ఉన్నారు. వీరికి ఈ నెల 11వ తేదీన విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్లో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేషలు అవార్డులను అందజేయనున్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారికి యూనివర్సిటీ ఉన్నతాధికారులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన కెమిస్ట్రీ అధ్యాపకుడు, దూరవిద్య కేంద్రం పరీక్షల కో–ఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్‌ను శనివారం దూరవిద్య కేంద్రంలో జరిగిన అభినందన కార్యక్రమంలో సన్మానించారు.

బాబూ.. పెంచిన చార్జీలపై సమాధానం చెప్పు

- సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్
- ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపోరు
- ధరల భారంపై ఇంటింటి ప్రచారం
- కరపత్రాలు పంపిణీ


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నరసరావుపేట: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్ చార్జీలను ఎందుకు పెంచారో ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రజాపోరు ప్రచారయాత్రలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వ రంగసంస్థలన్నింటినీ కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చూస్తోందని అన్నారు. అధిక ధరలను నియంత్రించి, నిత్యావసర ధరలను అందుబాటులోకి తీసుకురావాలని, విద్యుత్ ట్రూఆప్ చార్జీల రద్దు, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ నిర్ణయం ఉపసంహరణ, విద్యా, ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం, సీబీఎన్ కాలనీ ప్రాంతాలలో పర్యటించారు. ఆయా కాలనీలో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరి ప్రజలపై విపరీతమైన నిత్యావసర ధరాభారం మోపుతోందన్నారు. ట్రూఅప్ పేరిట రూ.18 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలపై ఎటువంటి భారాలు మోప మని, విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలలోనే విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని మోపడం సరైంది కాదన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

ప్రజలపైన మోయలేని భారాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి మరి ప్రజలపైన మోయలేని భారాలను వేస్తున్నాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో పేదలు ఆకలి అయితే జేబులు తడుముకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నాయకులు ఎస్.ఆంజనేయ నాయక్, డి.శివ కుమారి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు, స్కీం వర్కర్లు తమ సమస్యలపై సాగిస్తున్న పోరాటాలకు సీపీఎం అగ్రభాగాన నిలబడి పోరాడిందని, వేతన ఒప్పందాలను అమలు చేయకుండా మొండికేసిన యాజమాన్యాలు దిగొచ్చేలా చేయడంలో తమ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. అన్యాయంగా తొలగించిన కార్మికులను తిరిగి పనుల్లో తీసుకునేలా చేసేందుకు అనేక ఆందోళనలు చేపట్టామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 14 వరకు ఇంటింటా ప్రచారం నిర్వహించి, 14న కలెక్టరేట్, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు టి.పెద్దిరాజు, షేక్ సిలార్ మసూద్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ కార్యకర్తపై కేసు

మాచవరం: మండలంలోని మోర్జంపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్త అనంగి నరసింహా స్వామిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులపై సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో పోస్టులు పెట్టాడనే ఆరోపణలతో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదుపులోకి తీసుకొని, విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రియల్ ఎస్టేట్ ఆఫీసులో చోరీ

రూ.3.90 లక్షల అపహరణ

నరసరావుపేటటౌన్: రియల్ ఎస్టేట్ కార్యాలయంలో రూ.3.90 లక్షల రూపాయల నగదు అపహరణకు గురైన సంఘటన శనివారం పట్టణంలో చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బరంపేటకు చెందిన గోనం వెంకట సురేష్ సత్తెనపల్లి రోడ్డులో రియల్ ఎస్టేట్ ఆఫీస్ నిర్వహిస్తున్నాడు. బీరువాలో నగదు పెట్టి బజారుకు వెళ్లి వచ్చాడు. బీరువాలో ఉండాల్సిన రూ.3.90 లక్షలు కనిపించలేదు. బీరువా పగులగొట్టి నగదు అపహరించుకు వెళ్లారు. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్ఐ అశోక్ సంఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. సమాచారం అందుకున్న క్లూస్ టీం అక్కడకు చేరుకొని ప్రాథమిక ఆధారాలను సేకరించారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల

వినుకొండ(నూజెండ్ల): 12వ పీఆర్సీ కమిషన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఏపీ ఎన్జీవో హోంలో జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల ఉద్యమ అధ్యయన తరగతులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పేరుకుపోయిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, గత ఆరు నెలల నుంచి ఉపాధ్యాయులు దాచుకున్న పీఎఫ్, పీజీఎల్ఐ బకాయిలు కోట్ల రూపాయలలో పేరుకుపోయాయని వెంటనే చెల్లించాలని, 11వ పీఆర్సీ బకాయిలు, 90 నెలల పెండింగ్ డీఏలను ఎప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని, యాప్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పాఠశాలల పరిరక్షణకు రాజీలేని పోరాటం

యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్


మహాసభలో మాట్లాడుతున్న ప్రేమ్‌కుమార్

నరసరావుపేట ఈస్ట్: ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాజీలేని పోరాటం చేస్తుందని ఫెడరేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పి.ప్రేమ్‌కుమార్ తెలిపారు. మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి యూటీఎఫ్ నరసరావుపేట ప్రాంతీయశాఖల స్వర్ణోత్సవ మహాసభలు జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ, ఫెడరేషన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిందనీ, స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఉపాధ్యాయులు సమాజం పట్ల మరింత బాధ్యతగా మెలగాలని కోరారు. విద్యారంగం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలనీ, నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు యూటీఎఫ్ ఉపాధ్యాయులు అదనంగా గంట పాటు పాఠశాలల్లో బోధన చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం 117 జీఓను రద్దు చేసి తన హామీని నిలబెట్టుకోవాలన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత ఉందని తెలిపారు. అలాగే మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం యూటీఎఫ్ అలుపెరుగని పోరాటం చేసిందనీ, ఫలితంగా కూటమి ప్రభుత్వం పదోన్నతులు ఇవ్వటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రాంతీయ శాఖలకు నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. నరసరావుపేట అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎల్.పూర్ణచంద్రరావు, కె.వెంకటేశ్వర రావు, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్.మస్తాన్‌షరీఫ్, పి.సత్యానందరావు, రొంపిచర్లకు ఎం.రామాంజనేయులు, వి.లింగారావు, నకరికల్లుకు ఎస్‌కె.ఎం.భాష, వై.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ఎం.మోహనరావు, ఏ.భాగేశ్వరీదేవి, ఎన్.సుందరరావు, జి.ఆంజనేయులు వ్యవహరించారు.

క్రీడలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- సత్తెనపల్లి తహసీల్దార్ శ్రీనివాస చక్రవర్తి
- హోరాహోరీగా రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు
- గెలుపే లక్ష్యంగా చెలరేగుతున్న క్రీడాకారులు
- నేటితో ముగియనున్న ఫుట్‌బాల్ ఫైనల్ పోటీలు


పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

సత్తెనపల్లి: క్రీడల్లో సాధన ద్వారా మానసిక వికాసం సాధించడమే గాక ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని సత్తెనపల్లి తహసీల్దార్ కె.శ్రీనివాసచక్రవర్తి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ గుంటూరు, ప్రగతి జూనియర్ కళాశాల సత్తెనపల్లి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని శరభయ్యగుప్తా హిందూ ఉన్నత పాఠశాల, సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రెండోరోజు శనివారం 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -19 ఫుట్‌బాల్ బాల,బాలికల పోటీలు హోరాహోరీగా సాగాయి. నందిగామలో తహసీల్దార్ శ్రీనివాస చక్రవర్తి క్రీడాకారిణిలను పరిచయం చేసుకొని మాట్లాడారు.ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి రాష్ట్ర స్థాయి పోటీలను వినియోగించు కోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దన్నారు. క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకొని ధ్యాన్‌చంద్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలకు పేదరికం అడ్డు కాదన్నారు. అనంతరం శరభయ్య గుప్తా హిందూ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బాలురు ఎవరికి వారు గెలుపు తమదేనన్నట్టు చెలరేగిపోయారు. బాలుర విభాగంలో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ప్రకాశం జిల్లా జట్టు పై విజయనగరం జిల్లా జట్టు 1-0 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కి చేరుకుంది. నందిగామలో బాలికలు గెలుపులో వెనుకడుగు వేసేదే లేదన్నట్లు పోటీ పడ్డారు. బాలికల విభాగంలో విశాఖపట్నం జట్టుపై వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు 6-0 తేడాతో విజయం సాధించి ఫైనల్‌కి చేరింది. అదేవిధంగా గుంటూరు జిల్లా జట్టుపై అనంతపురం జిల్లా జట్టు 4-0 తేడాతొ విజయం సాధించి ఫైనల్ కి చేరింది. ఆదివారం ఫైనల్స్‌తో పోటీలు ముగియనున్నాయి. పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నారు. ఆయా కార్యక్రమాలల్లో ప్రగతి విద్యా సంస్థల అధినేత డాక్టర్ మక్కెన అచ్చయ్య, పరిటాల నరేష్, రాయపాటి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.నరసింహారావు, ఫిజికల్ డైరెక్టర్ లు యస్.సుధాకర్ రెడ్డి, పద్మాకర్, పి.శివరామకృష్ణ, లాకు పిచ్చయ్య, అనీల్ దత్తనాయక్, సత్యవతి,కాకుమాను సునీత, నాగశశికళ పాల్గొన్నారు.

ఉన్నత విద్యతోనే అత్యున్నతస్థానం

- న్యాయమూర్తి కె. మధుస్వామి
- బాలిక వసతి గృహంలో న్యాయసేవా దినోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుస్వామి

నరసరావుపేటటౌన్: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించటం ద్వారా అత్యున్నత స్థానాలకు చేరవచ్చని న్యాయమూర్తి కె.మధుస్వామి అన్నారు. న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్, జాతీయ అదాలత్‌లు నిర్వహించి 322 కేసులు ఈ ఏడాదిలో పరిష్కరించామన్నారు. తద్వారా కక్షిదారులకు రూ. 12 కోట్ల రూపాయల పైచిలుకు పరిహారం లభించిందన్నారు. అర్హులైన 40 మందికి ఉచిత న్యాయ సహాయం అందించామన్నారు. 125 న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించామన్నారు. ప్రతి రోజు లీగల్ సర్వీసెస్ క్లీనిక్ ద్వారా గ్రామాల్లో ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు ఇచ్చారన్నారు. పారా లీగల్ వలంటీర్ల ద్వారా ఉచిత న్యాయ సలహా కోసం నల్సా 15100 ను ఉపయోగించుకోవాలని ప్రచారం చేయించామన్నారు. ఎస్ఐ అరుణ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 112 సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సిహెచ్ నాగరాజ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: amvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 6(2) [illegible] 27.11.2024 [illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 27-11-2024, ఉ॥ 11.00 గం.లకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 27.11.2024, ఉ॥ గం॥ 10.00 గంటల లోపు

రిజర్వుధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది:27.11.2024, ఉ॥ 10.00 గం.ల లోపుగా పొందుపరచి జమచేయాలి.

క్ర. సం	రుణగ్రహీత /హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయబడినవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	గుంటూరు మెయిన్ బ్రాంచ్ [illegible]	రూ. 431.50 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-డిస్ట్రిక్ట్ [illegible] 875.25 [illegible]	రూ. 40.42 లక్షలు	రూ. 4.90 లక్షలు
			ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా [illegible] 2045 [illegible]	రూ. 74.07 లక్షలు	రూ. 7.50 లక్షలు
2	గుంటూరు మెయిన్ బ్రాంచ్ M/s ఓం సాయి రామ్ [illegible]	రూ. 223.37 లక్షలు	గుంటూరు, అంకిరెడ్డి పాలెం [illegible] పత్రాలు డీడ్ ప్రకారం.	రూ. 39.00 లక్షలు	రూ. 3.90 లక్షలు
3	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెసర్స్ పారామౌంట్ ఫుట్ వేర్ [illegible]	రూ. 475.29 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా [illegible] 10430/2015 [illegible] 220 చ॥గజాలు రెసిడెన్షియల్ ఖాళీ స్థలం హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 25.00 లక్షలు	రూ. 2.50 లక్షలు
			ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా [illegible] 183 చ॥గజాలు రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.7.40 లక్షలు	రూ. 74,000
4	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెసర్స్ [illegible]	రూ. 381.30 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా [illegible] 322 చ॥గజాలు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.8.98 లక్షలు	రూ. 89,800/-
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా [illegible] 226 చ॥గజాలు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ.6.30 లక్షలు	రూ. 63,000/-
5	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెసర్స్ సాయి కాటన్ ట్రేడర్స్ [illegible]	రూ. 608.26 లక్షలు	గుంటూరు జిల్లా [illegible] 211 చ॥గజాల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.44 లక్షలు	రూ. 85,000/-
6	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెసర్స్ శ్రీ సాయి దివ్య కాటన్స్ [illegible]	రూ. 527.62 లక్షలు	ఆస్తి నెం-1: [illegible] 0.49 సెంట్ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 29.00 లక్షలు	రూ. 2.90 లక్షలు
			ఆస్తి నెం-2: [illegible] 0.29 సెంట్ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 26.00 లక్షలు	రూ. 2.60 లక్షలు
7	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెసర్స్ శ్రీ సాయి పద్మావతి ట్రేడర్స్ [illegible]	రూ. 537.83 లక్షలు	ఆస్తి నెం-1: ప్రకాశం జిల్లా, ఒంగోలు [illegible] 266.66 చ॥గజాల విస్తీర్ణంతో ప్లాట్ నెం. 87. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.80 లక్షలు	రూ. 48,000/-
			ఆస్తి నెం-2: ప్రకాశం జిల్లా [illegible] 435.60 చ॥గజాల విస్తీర్ణంతో ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.92 లక్షలు	రూ. 39,200
8	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెసర్స్ విజయ కాటన్ ట్రేడర్స్ [illegible]	రూ. 758.36 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా [illegible] 1569/2013 తేది: 20.02.2013 [illegible] 1717.23 [illegible] 1435.77 [illegible]	రూ. 41.50 లక్షలు	రూ. 4.15 లక్షలు
			ఆస్తి నెం.2 [illegible] 1.94 1/2 [illegible] 0.778 [illegible] 0.46 [illegible] 0.18 [illegible]	రూ. 143.70 లక్షలు	రూ. 14.37 లక్షలు
9	గుంటూరు మెయిన్ బ్రాంచ్ M/s శుభం క్రాఫ్ట్ పేపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ [illegible]	రూ. 2376.41 లక్షలు	ఆస్తి నెం.1: నరసరావుపేట [illegible] ఎ. 4-80 సెంట్లు. హద్దులు డీడ్ ప్రకారం. [illegible] SA/161/2021 - DRT [illegible]	రూ. 263.04 లక్షలు	రూ. 26.30 లక్షలు
			ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా [illegible] M/s శుభం క్రాఫ్ట్ పేపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ [illegible] ప్లాంట్ & మెషినరీ.	రూ.115.69 లక్షలు	రూ. 11.57 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 21.11.2024, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in, హెల్ప్‌డెస్క్: 7046612345/ 6354910172/8291220220/9892219848 / 8160205051. ఇ-మెయిల్: support.ebkray@psballiance.com/ support.ebkray@procure247.com

తేది: 08.11.2024, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ APOSS ద్వారా డైరెక్ట్ - 10th / ఒకే సం॥లో ఇంటర్, దూరవిద్య ద్వారా BA/ B.Com, B.Sc/ M.A/ M.Sc/ MBA/ MCA. శ్రీ వర్షిని, 2/8, బ్రాడీపేట, గుంటూరు-2 ✆ 9440214612/ 9553534072/ 9652146801

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ (EAPCET-2025 AP&TS). అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర: శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

REAL ESTATE

■ గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKCలో ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 9948779955

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్ళు, స్థలాలు, పొలాలు, ప్లాట్లు అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించగలరు. 6281494079

■ గుంటూరు సిటీ లిమిట్స్‌లో ఇళ్ళ, ఇళ్ళ స్థలములు, ఫ్లాట్ అమ్మదలచిన, కొనదలచినవారు సంప్రదించగలరు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. డెవలప్‌మెంట్ కొరకు స్థలములు కావలెను. స్కంద మాత ఎంటర్‌ప్రైజెస్, గుంటూరు. 98850 43899

FLAT FOR SALE

■ గుంటూరు, కొరిటిపాడు సాయిబాబా రోడ్ 4వ లైన్‌లో శ్రీభార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు ఆక్యూపై. 7989456509, 9542757575

■ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ॥అ॥ల 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు ఆక్యూపై. 7989456509, 9542757575

■ తెనాలి చెంచుపేట స్వాతిటవర్స్ 2వ ఫ్లోర్‌లో 2BHK ఫ్లాట్ నెం202 ఉత్తర ఫేసిది & ఐతానగర్ లింగారావు సెంటర్ 5వ ఫ్లోర్‌లో 2BHK ఫ్లాట్ నెం 501 అన్ని వసతులతో అమ్మకం. బ్యాంక్‌లోన్ వస్తుంది. ✆ 9246520636 / 9704596230

■ పద్మిక నివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేట్ దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలకే. ఫోన్ : 98481 10543, 88855 66086

■ గుంటూరు సిటీలోని విద్యానగర్ 3/7లో కాకతీయరోడ్‌లో నిహారిక హోమ్స్ అపార్ట్‌మెంట్స్‌లో 2BHK,3BHK అన్ని వసతులతో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్స్ అమ్మకానికికలవు ✆9246483447, 9490639699

HOUSE FOR SALE

■ విజయవాడలో & రాజధానిలో క్రొత్త బిల్డింగ్స్ ,అపార్ట్ మెంట్స్ , స్థలాలు & మన్నలో మామిడి, జామ, నిమ్మ, టేకు మొక్కలతో,లక్షన్నర అద్దె వచ్చే 25సెంట్ల గెస్ట్ హౌసులు అమ్మకం. ✆ 9848207177

LAND FOR SALE

■ విజయవాడ To హైదరాబాద్ హైవేఫేసింగ్ కమర్షియల్ ల్యాండ్ 4ఎకరములు కలదు. ఐకానిక్ బ్రిడ్జికి 300 మీటర్స్‌లో కోర్ క్యాపిటల్ అమరావతికి 7కి.మీ దగ్గరలో సంప్ర: 98477 56501

■ విజయవాడ To మున్న, నూజివీడు రోడ్ ఫేసింగ్ 5ఎకరాలు కమర్షియల్ ల్యాండ్ షాపింగ్‌మాల్స్, హాస్పిటల్స్, హోటల్స్ పర్పస్‌కు కలదు. సంప్రదించండి: 89048 05198.

PLOT FOR SALE

■ ఫిరంగిపురం రైల్వేగేట్ దాటిన తరువాత అల్లంవారిపాలెంలో పడమర ఫేసింగ్ గల 1258 చ.గ. స్థలం అమ్మబడును. సంప్రదించండి. 9989784718 (నో బ్రోకర్స్)

■ గుంటూరు గోరంట్ల లాంఫామ్ ఎదురు అంజలి 3వ లే అవుట్‌లో ప్లాట్ నెం-420 అమ్మబడును. గుంటూరు జన చైతన్య వెంచర్‌లో, సీడ్ క్యాపిటల్‌లో ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9866410052.

■ గుంటూరు ,విక్నియార్డు దగ్గర శ్రీరాం నగర్ మెయిన్ రోడ్డుకు ఆనుకొని 450 చ॥గ॥ (40x100) కొలతలు గల ఉత్తరం/దక్షిణం గల కమర్షియల్ బిట్ స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర : 9397178039

TO-LET

■ నెలకి 8000 వేలు అద్దె వచ్చు 10x10 సైజు షాపు కేవలం 13లక్షలు మాత్రమే ప్రీలాంచ్ ఆఫర్ క్రింద అమ్మబడును. కొద్దిరోజులు మాత్రమే ఆఫర్. కావలసినవారు సంప్రదించండి. 9603666869

TO-LET COMMERCIAL

■ నల్లపాడు కైలాసగిరి టెంపుల్ దగ్గరలో 500గజాల స్థలంలో 2గదుల ఇల్లు, బోర్‌వెల్, ఫెన్సింగ్‌తో గేట్, CC కెమెరల తో కమర్షియల్‌కి రెంట్‌కు కలదు. ✆ 98662 85508

■ తెనాలి చెంచుపేట మెయిన్ రోడ్‌లో G+5 కమర్షియల్ బిల్డింగ్ 30,000 Sft ఫ్లోర్ వైజ్‌గా / మొత్తంగా లీజుకు / అమ్మకం & 790 గ॥లోని డూప్లెక్స్ ఇల్లు అమ్మకం. ఫోన్ : 80680 28917

WANTED

■ Madras Premium Coffee షాపు నందు పని చేయుటకువర్కర్స్ కావలెను. వర్క్ టైం: 5:30AM -2:00 PM & 2:00 PM-10PM. సంప్ర॥ లోటస్ హస్పిటల్‌ప్రక్కన,ఇన్నర్‌రింగ్‌రోడ్✆8919971039

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే ✆7794946666

■ గుంటూరు బ్రాడీపేటలోని విజయకలెక్షన్స్ & మెన్స్‌వేర్ నందు పనిచేయుటకు అనుభవం గల ఉత్సాహవంతమైన యువకులు కావలెను. వ:40సం॥లోపు ✆7997995488, 9816902902

■ గుంటూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలో పని చేయుటకు ఫీల్డ్‌ఆపరేటర్స్ స్మార్ట్‌ఫోన్ వాడకం తెలిసిన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఫుడ్ ట్రావెలింగ్+ వసతి కలదు. 9032041067, 7095945558

■ EAMCET - మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ చెప్పుటకు ఫ్యాకల్టీ కావలెను. సంప్ర : శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3 అరండల్ పేట, గుంటూరు. 73967 55801

■ Montessori EM School Lakshmipuram, Guntur. Requires Teachers and Incharges. Cont: 6305028254

■ Work From Home: Required Ladies & Gents with Degree/ B.Tech Background for an Educational Company in Guntur. 9063183834, 7396992444

■ అమరావతి రోడ్‌లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. సంప్ర॥ ✆95500 08995

■ తెనాలి అప్పడాల కంపెనీలో పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 15000/- రూపాయలు. సంప్ర॥ ✆92999 93959

■ ఉచితంగా Solar Technician Course 3నెలల కాలవ్యవధిలో నేర్పించి ఉపాధి చూపించబడును.ఉచితభోజనం & హాస్టల్ Only for ITI/ Diploma/EEE వ:18-30 సం ✆9177133358

■ రెడ్డీస్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్లుగా పనిచేయుటకు రెడ్డీస్ స్త్రీలు మాత్రమే కావలెను.జీతము: 10000-12000 వరకు ఇవ్వబడును. వయస్సు: 35+Retired. Qul: Any Degree. ఉచిత భోజనం & వసతి ఇవ్వ బడును. పనిచేయు స్థలం : రెడ్డ బాలికల వసతిగృహము, స్తంభాలగరువు, నర్సిరెడ్డి పాలెం,గుంటూరు-6 ✆9490980176

■ గుంటూరులో 100 బెడ్స్ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు 16-30సం॥లు 10th-MBA, అర్హత గల స్టాఫ్ M/F కావలెను. జీతం : 15 వేల వరకు ✆9440870099

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 18K. Ph: 9640258899, 9640468899

■ గుంటూరులోని ప్రముఖ అమెజాన్ & ఫ్లిప్‌కార్ట్ సర్వీస్ సెంటర్ మానస కస్టమర్ సర్వీస్ ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, టెలీ కాలర్స్, స్టోర్స్ మేనేజర్ (M/F) కావలెను. డిగ్రీ అర్హత మరియు సిస్టం నాలెడ్జ్ ఉండవలెను. మరియు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలలోని అన్ని మండలాల వారిగా ఫీల్డ్ వర్క్ చేయుటకు టీ.వి, వాషింగ్ మెషన్ & A/C టెక్నీషియన్స్ మరియు ఎలక్ట్రీషియన్స్ కావలెను. జీతం : రూ. 10 వేల నుండి 18 వేల వరకు. అర్హత : 10th, ITI, డిగ్రీ. స్వశక్తిమీద నిలబడాలనే ఆసక్తిగల అభ్యర్థులు కొత్తవారికి వర్క్ నేర్పించి ఉద్యోగం కల్పించబడును. 70953 55577

■ గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు PROలు కావలెను. Q: ఇంటర్ ఆపైన, బైక్ ఉన్న వాళ్ళకి ప్రాధాన్యత కలదు. సంప్ర॥ ✆ 99484 94667.

■ బోయపాలెం, వంకాయలపాడులోని ప్రముఖ పోల్స్ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు అనుభవంగల కంప్యూటర్ ఆపరేటర్స్, సివిల్ ఇంజనీర్స్ కావలెను. మంచిజీతం ✆8686835606

■ సైట్ సూపర్వైజర్లు కావలెను. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ నందు కనీసం రెండు సంవత్సరాలు అనుభవం ఉండవలెను. మ్యారేజీ అయి ఉండవలెను. విద్యా అర్హతలు: బిటెక్ సివిల్ చేసి ఉండవలెను. జీతము: 15000/-నుండి 25000/- వరకు ఇవ్వబడును. పనిచేయు స్థలము: మాస్టర్ మైండ్స్, గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 89784 80429

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692

■ Financial Company Wants Field Collection Executives in Tenali, Narasaraopet, Sattenapalli, Chilakaluripet & Guntur. Salary + Incentives.Cont:6300490073, 9949972701.

■ గుంటూరు RTC బస్టాండ్ దగ్గర ప్రముఖ ఆఫీస్‌నందు పనిచేయుటకు గర్ల్స్&బాయ్స్ కావలెను. వయస్సు: 30సం॥లోపు వారు. మంచిజీతం. సంప్ర॥ ✆7396717777

■ Start up కంపెనీ నందు పని చేయుటకు M/F స్టాఫ్ కావలెను (Fresh or 1సం॥ Exp) ఆ:డిగ్రీ, కంప్యూటర్ నాలెడ్జ్. సంప్ర॥ ✆6303666807

■ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు P/T, F/T క్యాషియర్లు, సప్లయర్లు, వెయిటర్లు కావలెను. భోజన వసతి సౌకర్యం కలదు ✆8143198968, 9573271161

■ ప్రముఖ కంపెనీ అగ్రి, ప్రాపర్టీ, బిజినెస్ కొరకు ఏజెంట్స్ DMA, DSA కావలెను. మంచి జీతం & కమీషన్ : 9518675529

■ బిజినెస్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ,తెలుగు, ఇంగ్లీష్ భాషలపై నైపుణ్యం.3 సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, రెజ్యూమ్‌లను hoadvtjobs@gmail.comకు పంపగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (ఇక్ష్లక్ష) ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 7075167541 7075167663

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనకారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.